ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా



మచిలీపట్నంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్‌పి జాషువా

సంక్షేమాభివృద్ధిలో దూసుకుపోతున్న 'కృష్ణా'

కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కష్ణా) : అధికారుల సమిష్టి కషితో కృష్ణాజిల్లా సంక్షేమాభివద్ధిలో ముందుకు దూసుకుపోతోందని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మచిలీపట్నంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో కలెక్టర్ బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఎస్‌పి పి.జాషువాతో కలిసి ప్రత్యేక వాహనంలోకి ఎక్కి వివిధ ప్లాటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద గత నాలుగేళ్లలో లక్షన్నర మంది రైతులకు రూ.553 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ప్రకతి (మిగతా 6లో)

త్యాగధనులను స్మరించుకోవాలి

వాడవాడలా 'ఘన'తంత్ర వేడుకలు

స్వాతంత్ర్యం సాధనకు ప్రాణ త్యాగం చేసిన ఎందరో మహానుభావులను, సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్నింటికన్నా ఉన్నతమైందని, దీనిని రూపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వంటి మహానుభావులు చిరస్మరణీయులని కొనియాడారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో సంక్షేమాభివృద్ధిలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలు ముందుకు పోతున్నాయని ఆయా జిల్లాల కలెక్టర్లు జి.రంజిత్‌బాషా, ఎస్.డిల్లీరావు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మేయర్ రాఅశ్రీ భాగ్యలక్ష్మి అన్నారు.

విఎంసి కార్యాలయ ఆవరణలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఫ్లోర్‌లీడర్ అరవ సత్యనారాయణ తదితరులు

విజయవాడలో జరిగిన వేడుకల్లో డిఆర్ఒ కె.మోహన్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో జెసి నూపూర్ అజయ్, డిసిపి విశాల్ గున్ని తదితరులు

అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ప్రజలకు సేవలందిస్తూ ఎన్‌టిఆర్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గరువారం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిసిపి విశాల్‌గున్ని, మేరీ ప్రశాంతి, (మిగతా 6లో)

మచిలీపట్నంలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతున్న ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు; నగరంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ దృశ్యం (కింద)

కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలి

రైతు సంఘాల సమన్వయ సమితి ట్రాక్టర్, బైక్ ర్యాలీల్లో నేతలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఢిల్లీలో రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను ఏడాదైనా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనందుకు నిరసనగా ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో, విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో గురువారం ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ రోడ్డులోని మూడు స్తంభాల సెంటర్ నుంచి కోనేరు సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా లక్ష్మీ టాకీస్ సెంటర్ వరకు నాలుగు కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగింది. ర్యాలీ (మిగతా 6లో)

విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు

బాలికలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

మంత్రి మేరుగ ఆకస్మిక తనిఖీ

వార్త 6లో

వార్త 8వ పేజీలో

బహుమతులు ప్రదానం చేస్తున్న సిహెచ్.బాబూరావు, దోనేపూడి కాశీనాథ్

సంక్రాంతి ఆటల పోటీల విజేతలకు బహుమతులు

మల్లవల్లి మెగా ఫుడ్‌పార్కులో ఆహార శుద్ధి కర్మాగారం

ట్రయల్ రన్‌కు సన్నాహాలు

మూడు ఉమ్మడి జిల్లాల్లోని మామిడి, జామ, టమోటా ప్రాసెసింగ్‌కు అవకాశం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి మోగాఫుడ్ పార్కులో ఆహార శుద్ధి కర్మాగారం (ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, సిపియు) ట్రయల్ రన్‌కు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. జిల్లాల పునర్విభజనకు ముందు కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లోని రైతులు పండ్లు (మామిడి, జామ), కూరగాయలు (టమోట) తదితర పంటలను నిల్వ చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎపిఐఐసి) దీని నిర్మాణం చేపట్టింది. ఆరేళ్ల తర్వాత ఈ సిపియు యూనిట్ నిర్వహణ లీజు కేటాయింపునకు త్వరలో టెండర్ పిలవనుంది. పండ్లు, కూరగాయల వంటి పంట ఉత్పత్తులు చేతికందే సమయంలోనే మార్కెట్లో వాటి ధరలు పతనమవుతున్నాయి. దీంతో వ్యాపారులు అడిగిన ధరలకు అమ్ముకుని రైతులు నష్టపోవాల్సి వసోంది. ఈసమస్య నుండి రైతులు గట్టెక్కించడానికిగాను ప్రభుత్వం సిపియు యూనియ్ నిర్మాణం చేపపట్టింది.

గంటకు ఆరువేల టన్నులు శుద్ధి

మల్లవల్లిలోని 1300 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇండస్ట్రియల్ పార్కుకు సమీపంలోనే 49 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర ప్రభుత్వం మెగా ఫుడ్‌పార్కును ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగానే 2017 సెప్టెంబర్లో రూ.77.25 కోట్లతో కాంట్రాక్టు సంస్థ మానిష్ ఫ్లోర్‌మిల్ సిపియు (మిగతా 6లో)

త్వరలో సిపియును లీజుకు ఇస్తాం

ఎపిఐఐసి విజయవాడ జోనల్ మేనేజర్ కె.సత్యసాయి సీతారామ్

మల్లవల్లి మెగా ఫుడ్‌పార్కులో సిపియు నిర్మాణం పూర్తయింది. ట్రయల్ రన్‌కు సన్నాహాలు చేస్తున్నాం. ఈ యూనిట్లో జామ, టమోటా పండ్లకు సంబంధించి పల్ప్, జూస్, జామ్, ఇతర పొడి రూపాల్లోకి మార్చుకుని నిల్వ చేసుకోవచ్చు. త్వరలోనే ఈ కర్మాగారాన్ని లీజుకు ఇవ్వడానికి టెండర్లను ఆహ్వానిస్తాం. ఈ ఏడాది మామిడి సీజన్ నాటికి రైతులు, వ్యాపారులకు ఈ యూనిట్ అందుబాటులోకి వస్తుంది. ఇందుకుగాను లీజు సందర్భంలో నిర్ణయించిన అద్దె చెల్లించాల్సి ఉంటుంది.

ట్రెజరీ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు చేతుల మీదుగా ఎన్‌టిఆర్ జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్స్ ఉద్యోగులు మెరిటోరియల్ సర్టిఫికెట్లు అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. డిస్ట్రిక్ట్ ట్రజరీ అండ్ అకౌంట్స్ కార్యాలయంకు చెందిన డిటిఏవో ఎం.హెచ్.రహమాన్, సీనియర్ అకౌంటెంట్ భాగ్యశ్రీ, అసిస్టెంట్ ట్రజరీ ఆఫీసర్ పి.వి.రమణారావు, సబ్ ట్రెజరీ ఆఫీసర్ కె.మల్లేశ్వరరావు, డిసివో బి.సత్యనారాయణసింగ్ సర్టిఫికెట్లను అందుకున్నారు.

ఏడుకొండలరావుకు పురస్కారం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎపిసిపిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పద్మజనార్ధన్‌రెడ్డి చేతుల

మీదుగా ఎపిసిపిడిసిఎల్ బెస్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కావేటి ఏడుకొండలరావు పురస్కారం అందుకున్నారు. ఏడుకొండలరావు గతంలో ఇబ్రహీంపట్నం ఏఈగా, గుణదలలో ఎడిగా విధులు నిర్వహించారు. విధి నిర్వహణ సమయంలో అంకితభావంతో పనిచేసి పలు రివార్డులు, వినియోగదారుల ప్రశంసలు అందుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, సాలిడ్ వెల్డ్ ప్రాసెసింగ్ సెంటర్‌ల నిర్వహణలో ఎన్‌టిఆర్ జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు బి.రామసీత కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

అధికారులకు అవార్డులు

ప్రజాశక్తి-నందిగామ: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, డిసిపి విశాల్ గున్ని చేతుల మీదుగా

ప్రశంసాపత్రం అందుకుంటున్న సతీష్

నందిగామ ప్రాంత అధికారులు అవార్డులు అందుకున్నారు. ఆర్డిఓ ఏ రవీంద్రరావు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, నగర పంచాయతీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.ప్రసాదు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి గురునాథం, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ వంశీకృష్ణ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

జిఒ 145 రద్దు హర్షణీయం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఐదుశాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా

ఇవ్వాల్సిందిగా గతంలో జారీ చేసిన జివో 145ను రద్దు చేస్తూ ప్రభుత్వం కొత్తగా జివో 13ను విడుదల చేయడం హర్షణీయమని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌హెంట్ కౌన్సిల్ (నరెడ్కో) విజయవాడ ఛాప్టర్ అధ్యక్షులు అమరనాథ్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జివో నెంబర్ 145ను రద్దు చేయడం వలన రియల్ ఎస్టేట్ నిర్వాహకులు లాభదాయకంగా ఉంటుందన్నారు. భవన నిర్మాణ దారులు, రియల్ ఎస్టేట్ నిర్వాహకులు గతంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన సందర్భంగా జివో 145 రద్దు నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మికి ధన్యవాదములు తెలియచేశారు. ఈజివో రద్దు చేయడం వలన రియల్ ఎస్టేట్ గతంలో నెమ్మదగా ఉందని దీనితో రియల్ ఎస్టేట్ రంగం పూర్వ వైభవం వస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే నిర్మాణ రంగానికి సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నరెడ్కో సిటీ ఛాప్టర్ జాయింట్ సెక్రటరీ రాజ్‌కుమార్, సభ్యులు జి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

భవానీపురంలో...

ఇబ్రహీంపట్నం...



తిరువూరులో...

'ఘన'తంత్ర వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో జెసి ఎస్.నుపూర్ అజయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఇంతియాజ్ పాషా పాల్గొన్నారు. మధురానగర్ పప్పులమిల్లు సెంటర్‌లో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి పోచయ్య జాతీయ జెండాను ఆవిష్కరించగా కృష్ణయ్య మాట్లాడారు. రాజ్యాంగ పీఠికను డివైఎఫ్ఐ నాయకులు రాము చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణమూర్తి, డివైఎఫ్ఐ కార్యదర్శి మురళి, నాయకులు బి.చిన్న తదితరులు పాల్గొన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ ఎల్.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కృష్ణలంక 20వ డివిజన్‌లో రక్తదాన శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ అడపా శేషు ప్రారంభించారు. 15వ డివిజన్ రామలింగేశ్వర్‌నగర్ గాయత్రి రోడ్డు రౌండ్‌టేబుల్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.వి ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవిశంకర్ పాల్గొన్నారు. ఎస్‌విఆర్ మునిసిపల్ పాఠశాల, వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఉర్దూ పాఠశాల, రైతు బజార్ తదితర సెంటర్లలో జరిగిన వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ వి.రాజకుమారి, మండల పరిషత్ కార్యాలయంలో వద్ద కె.శిల్పా, సిఐ కార్యాలయం ఎదుట ఐవి నాగేంద్ర కుమార్, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ సుబ్రహ్మణ్యం, మార్కెట్ యార్డు లో ఏఎంసీ ఛైర్మన్ కోటేరు మల్లేశ్వరి, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి కనగాల రవికుమార్ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. సొసైటీ వద్ద, నెహ్రూ సెంటర్ లో సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. **ప్రజాశక్తి-నందిగామ:** 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, నందిగామ సబ్ కోర్టు వద్ద జిల్లా జడ్జి ఎన్. శీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. నందిగామ సబ్ కోర్టు జడ్జి లక్ష్మీ రాజ్యం, జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఆర్టీఓ కార్యాలయం వద్ద ఆర్టిఓ పద్మావతి, నందిగామ ఎఎంసి కార్యాలయంలో ఎఎంసి ఛైర్మన్ మస్తాన్, ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆర్డిఓ రవీంద్రరావు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురేష్ , మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ భార్గవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్షురాలు చెన్ను ప్రసన్న కుమారి, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు సువర్ణరాజు హాజరయ్యారు. గూడవల్లిలో ఇఒ మస్తానరావు, నిడమానూరులో ప్రకాష్‌నాథ్, ఎనికేపాడులో ప్రసాద్, ప్రసాదంపాడులో రాజేంద్రప్రసాద్, రామవరప్పాడు లో రాంమోహన్, నున్నలో రమణ, పాతపాడులో చెన్నకేశవ, అంబాపురంలో భారతి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి సిరీన్ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: వాంబేకాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కంచి దుర్గ , అభివృద్ధి కమిటీ కన్వీనర్ కే రామరాజు, రైల్వే ప్రసాద్ పాల్గొన్నారు. 63వ డివిజన్లో కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాత పరీక్షల్లో ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయి మండల జెడ్పిటిసి యేసుపోగు దేవమణి, యేసుపోగు శ్రీనివాస్ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచి భూక్య సీతమ్మ, మండల వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, గ్రామ సొసైటీ అధ్యక్షుడు రంగిశెట్టి ముక్తేశ్వరరావు, గాదెల రామారావు, ఎంపీడిఓ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యార్థులతో 75 మీటర్ల జాతీయ జెండాను ఇబ్రహీంపట్నం పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు జి గోపినాయక్, జిల్లా కమిటీ సభ్యులు బాష, సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, ఐద్వా మండల నాయకులు పార్వతి బేబీ పాల్గొన్నారు. కొత్తగేటు శ్రామికనగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మిక్కిలి భాగ్యమ్మ జెండా ఆవిష్కరించారు. కొండపల్లిలోని డాక్టర్ మోహనరావు మెమోరియల్ ట్రస్ట్ హస్పటల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ రిలయన్స్ ఇండస్ట్రీస్ రిటైర్డ్ వి.శివరామకృష్ణ జెండా ఆవిష్కరించారు. డాక్టర్ ఎన్‌టిటిపియస్‌లో చీఫ్ ఇంజనీర్ పి.అశోక్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎపిజెన్‌కో శిక్షణా కేంద్రంలో చీఫ్ ఇంజనీర్ ఎస్.నాగభూషణరావు జెండా వందనం చేశారు. **ప్రజాశక్తి-తిరువూరు:** స్థానిక నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను సంఘ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో నాగేశ్వరరావు, మునకుళ్ల సచివాలయంలో కార్యదర్శి సురేష్ కుమార్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ బాలకష్ణ జాతీయ జెండాలను ఎగురవేశారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాంధీ, జడ్పిటిసి సభ్యురాలు నాగమణి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మ కుమారి, మండల మహిళా సమైక్య కార్యాలయంలో సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె జలజ, పిఎసిఎస్‌లో సొసైటీ అధ్యక్షుడు నరసింహారావు, స్టేషన్ నందు ఎస్సై హరిబాబు, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఇఒ లీల కుమార్, ఛైర్మన్ చెన్నకేశవరావు జాతీయ జెండాను ఎగరవేశారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** విజ్ఞాన్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం ఎన్‌సిసి శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, గత నెలలో నిర్వహించిన స్పోర్ట్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపల్ యన్.యస్ సుధీష్, ఎన్‌సిసి ఆఫీసర్ పి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భవానీపురం చర్చి సెంటర్లో జాతీయ పతాకాన్ని గాంధీ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిఐటియు పశ్చిమ నగర అధ్యక్షులు జి.వెంకట్రావు, ఆటో వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎమ్.ఎస్.బేగ్, సారిపల్లి వెంకట రాధాకృష్ణ, నవిరి మహేష్, బూర కనకారావు, శిరంశెట్టి నాగేంద్ర, పిళ్ల సుదర్శన్, షేక్ సుబాని, దూది బ్రహ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 43వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు దూది బ్రహ్మయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఊర్మిళానగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పోతిన రామారావు వీధి తమ్మిన గురవమ్మ సత్రం వద్ద జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ జెండా వందనం చేశారు. ఎస్‌కెపివి హిందూ హైస్కూల్లో ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని పాఠశాల కార్యదర్శి కెఎల్‌వి మోహనరావు స్వీకరించారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మెరిట్ విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు అందజేసిన ఉపకార వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. దుర్గగుడి ఘాట్‌రోడ్‌లోని ఓం- టర్నింగ్ వద్ద ఇఓ దర్బముళ్ల భ్రమరాంబ జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిట్టినగర్‌లోని విజయ మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు.

విజయవాడలో జాయింట్ కలెక్టర్ నూపూర్, డిఆర్ఒ మోహన్

నందిగామలో...

మధురానగర్‌లో...

ఐక్యతా భావాన్ని పెంపొందించాలి : డిఆర్‌ఒ

కలెక్టరేట్ (కృష్ణా) : దేశంలోని జీవన విలువలు, నేల పట్ల గౌరవం, ప్రజలతో గల అనుబంధం.. 'నేను భారతీయుణ్ణి' అనే ఒక ఐక్యతా భావం పూల దండలో దారంలా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన

మాట్లాడుతున్న డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు

జాతీయ సమైక్యత భావన పై జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు, విశ్రాంత చరిత్ర ఉపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వరరావు, పి. నాగులు, ఎస్. నిఖిల, అద్దంకి శర్వాణి, డి. యోగ శ్రీ, సుంకర జయ సింధూర, దినేష్ కార్తీక్ , హర్ష కీర్తన, సౌమ్య హాసిని తదితర విద్యార్థిని విద్యార్థులు జాతీయ సమగ్రతపై మాట్లాడారు. జిల్లా పరిషత్ సీఈవో జె శ్రీనివాసరావు, డిఆర్డిఎ పి డి, మెప్మా ఇన్చార్జ్ పి ఎస్ వి ప్రసాద్, ప్రఖ్యాత వ్యాఖ్యాత కె జగదీశ్వర్ రావు, గుడివాడ డి ఎల్ పి ఓ కే.ఎస్. సుబ్బారావు, గుడ్లవల్లేరు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ (డాక్టర్) పలువురు విద్యార్థిని విద్యార్థులు, స్వయం సహాయక బృంద మహిళలు, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రీడాకారులతోనే దేశానికి మరింత ప్రతిష్ట : ఎంఎల్‌ఎ వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలో రోలర్ హాకీ క్రీడాకారుడు షేక్ రియాన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ గురువారం అభినందించారు. ఇటీవల బెంగళూరులో జరిగిన 60వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో భాగంగా ఇన్ లైన్ హాకీ సబ్ జూనియర్స్ బాలుర కేటగిరి విభాగంలో షేక్ రియాన్ వెండి పతకం సాధించాడు. పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మానసికంగా, శారీర ధృఢత్వం ఉంటుందని వంశీ అన్నారు భవిష్యత్తులో రియాన్ మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఇలాంటి మెడల్స్ మరెన్నో సాధించి మన దేశం గర్వపడేలా ఎదగాలని ఆశీర్వదించారు. రియాన్ విజయానికి తోడ్పడిన కోచ్ కబీర్, తల్లి తండ్రులు పాతిమాజమీర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి గౌసాని, వైస్ ఎంపిపి సాతులూరి శివ నాగరాజకుమారి, వైసీపీ నాయకులు లుక్కా ప్రసాద్, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు..

షాదీఖానాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

షాదీఖానాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వం లక్షలాది రూపాయలను కేటాయిస్తోందని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తెలిపారు. గురువారం గన్నవరం ముస్లిం పేటలోని షాదీ ఖానాలో ఎంపీ నిధులు రూ.10 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో మొదటి అంతస్తు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. షాదీ ఖానాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి వారు పెళ్లిళ్లు చేసుకోవడానికి అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో షాదీ ఖానాల అభివృద్ధికి లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఎంపీపీ అనగాని రవి, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, ముస్లింలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు

గంజాల సీతారామయ్య

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణ నేతృత్వంలో పమిడిముక్కల మండలాన్ని అన్ని రంగాల్లో జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దటానికి కృషిచేస్తున్నామన్నారు. మండలంలోని ప్రజలకు రాష్ట్రప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తున్నామన్నారు. సిఎం వైఎస్ జగన్ ఆశీస్సులతో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. కృష్ణాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ముసలి నాయక పాలెం పాఠశాల అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

ఆర్‌టిసి డిఎం హనుమంతరావు, ఎడిఎం శ్రీలక్ష్మిలకు ఉత్తమ పురస్కారాలు

అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు, అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీలక్ష్మిలకు ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించింది. అవనిగడ్డ ఆర్టీసీ డిపోను ప్రగతి పథంలో నడిపించినందుకుగాను ఈ అవార్డుకు వీరిని అధికారులు ఎంపిక చేశారు. మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్‌భాష చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ డిపో అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌ను అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం

గన్నవరం(హనుమాన్ జంక్షన్)

బాపులపాడు మండలం కానుమోలు ఆయుష్ ఆసుపత్రి డాక్టర్ కే వాహిని ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ కె.వాహిని మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా తమ ఆరోగ్యాలను సైతం పక్కన పెట్టి, బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారన్నారు. కానుమోలు ఆయుష్ మెడికల్ ఆఫీసర్ కే వాహిని, పెనమకూరు ఆయుష్ మెడికల్ ఆఫీసర్ బి. మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఉయ్యూరులో బాలోత్సవం

ఉయ్యూరు : ఉయ్యూరులో బాలోత్సవం శనివారం జరగనుంది. పిల్లల పండుగను జయప్రదం చేయాలని కమిటీ నిర్వాహకులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బాలోత్సవానికి ఉయ్యూరు పరిసర మండలాలైన తోట్లవల్లూరు, పమిడిముక్కల, కంకిపాడు తోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొందింపజేయటానికి గాను ఏటేటా బాలోత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉయ్యూరులోని శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల ప్రాంగణంలో బాలోత్సవ వేదిక ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావు హాజరుకానున్నారు. స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ప్రదర్శనలను తిలకించటానికి అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

పింగళి వెంకయ్య విగ్రహావిష్కరణ

గన్నవరం(హనుమాన్ జంక్షన్) : బాపులపాడు మండలం వేలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహావిష్కరణ గురువారం జరిగింది. మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని పింగళి వెంకయ్య మనవరాలు సుశీలమ్మ చేతుల మీదగా ఆవిష్కరించారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఊరేగింపు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం శేష వాహనంపై స్వామివారి గ్రామోత్సవం రావి వారిపాలెం గ్రామం వరకు నిర్వహించారు. అనంతరం ఎదురుకోలు ఉత్సవం, రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ చక్రధరరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించారు. జనసేన పార్టీ మోపిదేవి మండల శాఖ ఆధ్వర్యంలో సంయుక్త కార్యదర్శి మత్తి వెంకటేశ్వరరావు మజ్జిగ పంపిణీ చేశారు. తొలుత మత్తి వెంకటేశ్వరరావు గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

హోమియో వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంట్రప్రగడ గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి కోరారు. మండలంలోని వెంట్రప్రగడలో నూతనంగా ఏర్పాటు చేసిన హోమియో వైద్య క్లినిక్‌ను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇంగ్లీష్ మందులు కంటే హోమియో వైద్యం ఎంతో సత్ఫలితాలను ఇస్తోందన్నారు. చిన్న వయసులోనే హోమియో వైద్యులుగా పట్టా పొందిన దిలీప్‌ను ఆమె అభినందించారు. మాజీ సర్పంచ్ గంటా కృష్ణవేణి, గంటా దేవదానం, మండవ జానకిరామ్, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ వెంట్రప్రగడ గోపాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఐబి పేట గ్రామ శివారు ధర్మ చెరువు గట్టున నివసించే ఎస్సీ కుటుంబాల్లోని ఒకరి ఇల్లు బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంతో పూర్తిగా

నిత్యావసర సరుకులు పంపిణీచేస్తున్న ప్రతినిధులు

దగ్ధమైంది. కోడూరు మండల, కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ శాఖలు అందించిన వంట సామాగ్రి, కూరగాయలను ప్రతినిధులు గురువారం అగ్ని ప్రమాద బాధితులకు అందజేశారు. కోడూరు మండల రెడ్ క్రాస్ శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, సభ్యులు వేణు, కొండవీటి సురేష్, జొన్న రవి శంకర్, కంచర్లపల్లి నాంచారయ్య పాల్గొన్నారు. వాసవి క్లబ్ కోడూరు వారి తరపున ఆ కుటుంబానికి 25కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, బట్టలు, వంట సామాగ్రి అందజేశారు. వాసవీ క్లబ్ అధ్యక్షులు దేసు మల్లికార్జునరావు,ప్రధాన కార్యదర్శి అర్వపల్లి శివరామకృష్ణప్రసాద్, కోశాధికారి కోడూరు వెంకట సత్యనారాయణ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు మద్దాళి ప్రసాద్, మాజీ రీజియన్ సెక్రటరీ అద్దేపల్లి సత్యనారాయణ, గూడూరు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నజీర్ బాషాకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మండలం సచివాలయాల కన్వీనర్‌గా ఎంపికైన మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషను మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఎంపీటీసీ సభ్యులు నజీర్ భాషను సత్కరించారు. అవనిగడ్డ పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు, వైసిపి నాయకులు తుంగల అంకారావు, మునిపల్లి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నజీర్‌భాష మాట్లాడుతూ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ఆశీస్సులతో ఈ పదవి తనకు లభించిందన్నారు. అందరి సహాయ సహకారాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీఇచ్చారు

ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని కర్షక ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్‌నాయుడు ఖాకీ యూనిఫాం షర్ట్ బిట్లను అందజేశారు. గురువారం ఆటో స్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో 65 మంది కార్మికులకు యూనిఫాం షర్ట్ బిట్లను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు దాసి దేవదానం అధ్యక్షత వహించి మాట్లాడారు. కరోనా కష్టకాలంలో శ్యామ్ కిషోర్ నాయుడు అనేకమంది కార్మికులను ఆదుకున్నారన్నారు. ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ నాయుడు మాట్లాడుతూ ఆటో కార్మికులు శ్యామ్‌కిషోర్‌ను ఆటో వర్కర్స్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, పులిగడ్డ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దోవారి రమేష్, కార్యదర్శి కేసన గణేష్, కోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, గోళ్ల సుబ్బారావు, ప్రేమల శ్రీనివాసరావు, సాయి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఛార్జీల పెంపు దారుణం : సిపిఎం

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన టోల్ ప్లాజాను పురస్కరించుకుని ఆర్టీసీ బస్సు ఛార్జీలు రూ.10 చొప్పున పెంచటం దారుణమని సిపిఎం మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నానికి ప్రతిరోజూ వందలాదిగా ప్రయాణీకులు, ప్రజలు వెళ్లి వస్తుంటారని పేర్కొన్నారు. టోల్ ప్లాజా పేరుతో రూ.10 చొప్పున ప్రయాణీకులపై అదనంగా ఛార్జీలు పెంచటం వల్ల పేద ప్రజలకు పెనుభారంగా మారుతుందని పేర్కొన్నారు. పెంచిన ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

డాక్టర్ పద్మకు పలువురు అభినందన

పమిడిముక్కల : పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించటం ద్వారా జిల్లా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని పమిడిముక్కల మండలం వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ పద్మ అందుకున్నారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఈ పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. జిల్లాకలెక్టర్ రంజిత్‌భాష, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి జి.గీతాభాయి సమక్షంలో పురస్కారాన్ని అందుకోవటం అభినందనీయమని పమిడిముక్కల ఎంపిపి కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణ కుమారి, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ సుధా ప్రవీణ్, అభినందనలు తెలిపారు. వీరంకిలాకు సిహెచ్‌ఒ రమణ, ఎం.యూన్నీ, వెంకట్రావు, సుబ్బారావు, కృష్ణమోహన్, శివకుమారి, బుజ్జిబాబు, సుమలత, లక్ష్మీ నాంచారమ్మ, రంగమ్మ అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు. **బంటుమిల్లి :**కృష్ణాజిల్లా ఎస్పీ, కలెక్టర్ పి.రంజిత్ భాష చేతుల మీదుగా ఉత్తమ అవార్డును బంటుమిల్లి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ సిపి డిసిఎల్ ఎం రవికుమార్ అందుకున్నారు.

ప్రత్యేక పూజలు

మోపిదేవి : శ్రీ సకలేశ్వర స్వామి వారి దేవస్థానంలోని శ్రీ సరస్వతి దేవాలయంలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు పెల్లూరి వెంకటేశ్వరరావు, పెల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా నిర్వహించారు. దాదాపు 100 మంది దంపతులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

ఎన్‌టిఆర్ జిల్లా అధికారులకు ప్రశంస

ప్రజాశక్తి-విజయవాడ: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జెసి ఎస్ నుపూర్ అజయ్, డిసిపిలు విశాల్‌గున్ని, మేరీ ప్రశాంతి, సబ్ కలెక్టర్ అతిధిసింగ్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, నందిగామ ఆర్‌డివో వైవి ఎ.రవీంద్రరావు, డిటిసి యం పురేంద్ర, డిపివో జె.సునీత, డిఇవో సివిరేణుక, డియంహెచ్‌వో యం సుహాసిని, జిఎస్‌డబ్లుఎస్ అధికారి కె.అనురాధ, ఏపిఎస్‌సిఎస్‌సిఎల్ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాస్‌ముర్తి, అడిషనల్ కమిషనర్ వి.శ్యామల, జిల్లా హౌసింగ్ అధికారి వి.శ్రీదేవి, డిఐపిఆర్ యు.సురేంద్రనాద్, ఐసిడిసి పిడి జి.ఉమాదేవి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ యం.రుక్మాంగదయ్య, అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటి ప్రత్యేక అధికారి డా.వెలగా జోషి, గనుల శాఖ డిడి కె. సుబ్రమణేశ్వరరావు, జలవనరుల శాఖ ఎస్సీ తిరుమలరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె. విద్యాసాగర్ జిల్లా కోపరేటివ్ అధికారి సిహెచ్ శైలజ, జిల్లా సర్వే అధికారి కె. సూర్యారావు, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా. జె.సుమన్, డిఎస్ డబ్ల్యువో యు.శ్రీనివాస్, ఏపిఇడబ్ల్యుఐడిసి ఇఇ బి. అనిల్‌కుమార్, జిల్లా వకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సి.ఎస్ఎస్ఎన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ టి.ప్రసాద్‌రావు, దుర్గగుడి ఇవో డి. భ్రమరాంభ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఎల్ రమ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.సమరం, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ మిరియల వెంకటేశ్వరరావు, ఫోరం ఫర్ చైల్డ్ లైన్ డైరెక్టర్ బిఎస్ కోటేశ్వరరావు, జిల్లా కోర్డినేటర్ అరవ రమేష్, వత్సవాయి తహశీల్దార్ వైకుఠరావు, నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్రకుమార్, నందిగామ కమిషనర్ జయరాంతో పాటు 445 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలను అందుకున్నారు.



త్యాగమూర్తుల స్ఫూర్తితో నగరాభివృద్ధి

మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్

ప్రజాశక్తి-విజయవాడ: గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు మూడు సర్కిల్స్ కార్యాలయాల్లో గురువారం ఘనంగా జరిగాయి. విఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నగరపాలక సంస్థ జెండాను ఆవిష్కరించారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం ఎందరో ప్రాణ త్యాగం చేశారని, వారి స్ఫూర్తితో నగరాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మికులు

ఒకకుటుంబంలా వ్యవహరిస్తూ నగర ప్రజల అవసరాల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందన్నారు. దినకర్ మాట్లాడుతూ భారత రాజ్యాగం అన్నింటి కన్నా ఉన్నతమైనదని, దీనిని లిఖించుటలో ముఖ్య పాత్ర పోషించిన అంబేద్కర్ వంటి మహానుభావులు చిరస్మరణీయులన్నారు. నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి అందరం కలిసి కట్టుగా పని చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలోఉత్తమ సేవలందించిన 98 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు బెల్లం దుర్గ, ఆవుతు శ్రీ శైలజ, వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, షేక్ రహమతున్నీసా, అదనపు కమిషనర్ (జనరల్) డా.యం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, సిటీ ప్లానర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విఎంసి అధికారులు, సిబ్బంది


జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష నుంచి శకటాల ప్రదర్శనలో ప్రథమ బహుమతిని అందుకుంటున్న వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు

ద్వితీయ బహుమతి అందుకుంటున్న జిల్లా విద్య, సమగ్ర శిక్ష అధికారులు

అవనిగడ్డ ఆర్టీసీ డిఎంకు పురస్కారానన్ని అందజేస్తున్న కలెక్టర్


కలెక్టర్ నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్‌పాల్

కృష్ణా యూనివర్శిటీలో పతాకాన్ని ఎగురవేస్తున్న విసి కె.రామమోహనరావు

కృష్ణాజిల్లాలో ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్న అధికారులు వీరే

జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ తోట శ్రీరంగ సత్యబాలాజీకి పురస్కారం

అవనిగడ్డ ఆర్టీసీ ఎడిఎం శ్రీలక్ష్మికి పురస్కారాన్ని అందజేస్తున్న కలెక్టర్

గన్నవరం హౌసింగ్ ఎఇకి పురస్కారం ఇస్తున్న కలెక్టర్

స్కాలర్‌షిప్‌లు ఇస్తున్న గొర్రెపాటి కుటుంబీకులు

గన్నవరంలోని హెచ్‌సిఎల్ కార్యాలయంలో

గుడివాడలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్

జిల్లా పరిషత్ కార్యాలయంలో..

లోకేష్‌కు మద్దతుగా టిడిపి పాదయాత్ర

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

బాపులపాడు మండలం కానుమోలు సీతారాములస్వామి గుడి నుండి పాదయాత్ర నిర్వహించారు. మండల నాయకులు, కార్యకర్తలు సీతారామస్వామి గుడి నుండి జంక్షన్‌లో అభయ ఆంజనేయ స్వామి గుడి వరకు 'సైకో పోవాలి..సైకిల్ రావాలి' అనే నినాదంతో పాదయాత్ర సాగించారు. జెండా ఊపి మూల్పూరి వెంకటరత్నం యాత్రను ప్రారంభించి మాట్లాడారు. టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ పాల్గొన్నారు. **గుడివాడ :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం కుప్పం నుంచి ప్రారంభించనున్న 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని కాంక్షిస్తూ గురువారం గుడివాడలో టిడిపి శ్రేణులు సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద వెయ్యి, నూట, పదహారు కొబ్బరికాయలు కొట్టిన కార్యకర్తలు. మసీదు, చర్చిలో సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. గుడివాడ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-ఉయ్యూరు

మాఘమాసం వసంత పంచమిని పురస్కరించుకుని శ్రీజగదంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో గురువారం బాలలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సీహెచ్‌వివి కుటుంబరాజు అధ్యక్షత వహించారు. పలకలు, బలపాలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఆలయ ఉద్యోగి పి.మురళి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యకిషోర్, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పూర్ణచంద్రరావు, బాల తదితరులు సేవలందించారు.

జెసి ఛాంబర్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇటీవల ఆధునీకరించిన జాయింట్ కలెక్టర్ చాంబర్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష బాషా ప్రారంభోత్సవం చేశారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లుతో కలసి ఆధునీకరించిన నూతన చాంబర్ ను ప్రారంభించారు. చాంబర్ లో కలియ తిరిగి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

గొర్రెపాటి ట్రస్ట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-చలపల్లి

పేద విద్యార్థులకు గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా స్కాలర్‌షిప్ అందిస్తున్నట్లు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. గురువారం చల్లపల్లిలోని విజయా హైస్కూలులో గొర్రెపాటి వెంకట్రాయులు - ఉదయ భాస్కరమ్మల విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీబీఎస్, బీ.టెక్ విద్యార్థులు 124 మందికి రూ.6లక్షల 93 వేలు అందచేశారు. కరస్పాండెంట్ గొర్రెపాటి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, ట్రస్ట్ సభ్యులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వేమూరి విశ్వేశ్వరరావు, మాలెంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు

రెడ్‌క్రాస్ సేవలకు ఉత్తమ ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో జీవితకాల మెంబర్‌షిప్ కల్పించటంలో ఉత్తమ పనితీరు కనబరిచిన కృష్ణాజిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ తోట శ్రీరంగ సత్య బాలాజీ, అత్యధిక బ్లడ్ యూనిట్స్ సేకరించిన నాగాయలంక సబ్ బ్రాంచ్ చైర్మన్ భోగాది విష్ణువర్ధన్, అద్భుత సేవలు అందిస్తున్న గుడివాడ సబ్ బ్రాంచ్ నుండి మాచర్ల రామకృష్ణలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్లో గురువారం నిర్వహించిన 74 వ గణతంత్ర వేడుకల్లో పురస్కారాలు అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాశాఖను చక్కని నాయకత్వంతో ప్రగతి పథంలో నిలిపిన చైర్మన్ ప్రతిభా పురస్కారం అందుకున్నందుకు రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినందించారు.

ఆర్‌కెకు ఉత్తమ సేవా పురస్కారం

గుడివాడ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గుడివాడ పట్టణ ఆర్‌కె వారియర్స్ కి కష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ భాష, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్‌పీ) జాషువ ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

మంత్రి మేరుగ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్నలో గల బాలికల వసతి గృహాన్ని గురువారం రాత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గహం బాలికలను అడిగి పలు అంశాలను తెలుసుకున్నారు. వసతి గహం పనితీరుపై సంతప్తి వ్యక్తం చేశారు. విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దష్టి పెట్టాలాన్నారు. ఆరో తరగతి పిల్లలు సిఎం పేరు చెప్పలేకపోవడంతో ఉన్నత పాఠశాలలో బోధన మెరుగు పరిచ్చేలా శ్రద్ధ పెట్టాలని సూచించారు. వసతి గహ సమాచారం పట్టికలో మంత్రి పేరు మార్చకపోవడం పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు. వెంటనే మార్చాలని సూచించారు.

గృహ నిర్మాణ శాఖ శకటానికి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ బిశ్వబ్యూషన్ హరిచందన్ ల సమక్షంలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి 13 అలంకత శకటాలు తమ తమ శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివద్ధి పథకాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాయి. ఉత్తమ శకటాల ఎంపికకై ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మునిసిపల్ శాఖ విశ్రాంత డి ఈ జెట్టి రామకష్ణ మోహన్ రావు, ఆంధ్రా లయోలా కళాశాల అధ్యాపకులు డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఇక గహ నిర్మాణ శాఖ, డిజిటల్ విద్యాబోధన, గ్రామ, వార్డు సచివాలయాల శకటాలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు లభించగా, రాష్ట్ర గవర్నర్ ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులను అభినందిస్తూ అవార్డులు అందజేశారు.

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో గణతంత్ర వేడుకల సందర్భంగా ర్యాలీ నిర్వహించిన ర్యాలీలో విద్యార్థినులు, ప్రిన్సిపాల్ ఎస్.రాధారమణశ్రీ, పిఒ కె.పద్మావతి, ఎపిఒ వరలక్ష్మి, నిర్మల మేరీ

ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రి ఆవరణలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీం) వాలంటీర్లు, అధ్యాపక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాధారమణశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంద్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రెండో సంవత్సరపు విద్యార్థిని శరద్దీపిక అద్భుతంగా ప్రసంగించింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల నుండి ప్రభుత్వ దంత వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎన్ఎస్ఎస్ పిఒ కె.పద్మావతి, ఎపిఒ వై.వరలక్ష్మి, అధ్యాపక సిబ్బంది నిర్మల మేరీ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో...

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలోని కేంద్రీయ విద్యాలయం నెంబరు - 1లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ హైదరాబాద్ క్షేత్ర కార్యాలయం నుండి అసిస్టెంట్ కమిషనర్ ఎం.రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సిబిఎస్ఇ పరీక్షలో జాతీయ స్థాయిలో టాప్ 1.5 శాతంలో మెరిట్ సర్టిఫికెట్లు సాధించిన నలుగురు విద్యార్థులను ఆయన అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకుగాను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. హిందీ రాజ భాష నగర స్థాయి పోటీల్లో బహుమతులు సాధించిన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు.

విజయవాడలోని కేంద్రీయ విద్యాలయం-1లో గణతంత్ర దినోవ్సవ వేడుకల్లో విద్యార్థుల పెరేడ్, చిత్రంలో అసిసెంట్ కమిషనర్ ఎం.రాజేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది సీతారం

'ఠాగూర్'లో

ఎంజి రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.రమాదేవి, సిబ్బంది డి.రమేష్, జె.శంకర్, కుమార్, దుర్గాంబ పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాయలంలో జరిగిన వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ తదితరులు

మొదటి పేజీ తరువాయి

సంక్షేమాభివృద్ధిలో దూసుకుపోతున్న 'కృష్ణా'

వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన 16,572 మంది రైతులకు గత నాలుగేళ్లలో రూ.121 కోట్ల పంటల బీమాతోపాటు 16 వందల మంది రైతులకు రూ.1.20 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణాలు పథకం కింద 50 వేల మంది రైతులకు రూ.8 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో 18,431 ఎకరాలను 22-ఏ నిషేధిత జాబితా నుండి తొలగించి 12 వేల మంది రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంతో జిల్లాలో 100 గ్రామాల్లో రీసర్వే పూర్తిచేసి రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. జగనన్న కాలనీలు, పిఎంఆర్‌వై, పట్టణ గహనిర్మాణ పథకం కింద రూ.1678.41 కోట్లతో 93,245 గహాలను మంజూరు చేయగా, వీటిలో 81,051 గహాల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. ఎపి టిడ్కో ద్వారా గుడివాడలో 8,912, మచిలీపట్నంలో 2,304, ఉయ్యూరులో 232 గహాలు నిర్మించామని, రూ.140 కోట్లతో మౌలిక వసతుల కల్పన, అభివద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం కింద జిల్లాలో 591 పనులు మంజూరు చేయగా, 543 పనులు రపారంభించామన్నారు. వైఎస్‌ఆర్ పింఛను కానుక పథకం కింద రూ.2,500 పింఛన్‌ను జనవరి నుండి రూ.2,750 పెంచి అందిస్తున్నామని, గత మూడున్నర ఏళ్లుగా జిల్లాలో రూ.2,435 కోట్లు అందించామని తెలిపారు. జగనన్న అమ్మఒడి ద్వారా తల్లిల ఖాతాల్లో గత మూడేళ్లలో రూ.1,791 కోట్లు జమ చేశామన్నారు. జగనన్న తోడు పథకం కింద రెండు విడతలుగా జిల్లాలో 10 వేల మంది లబ్ధిదారులకు రూ.20 కోట్లు అందించామని, చేయూత పథకం కింద లక్షా 20 వేల మంది లబ్దిదారులకు రూ.738 కోట్లు, ఆసరా పథకం కింద 31,289 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,28,925 మంది పొదుపు ఖాతాలకు రూ.620 కోట్లు జమ చేశామన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద లక్షా 35 వేల మంది విద్యార్థులకు రూ.385 కోట్లు అందించామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద గత నాలుగేళ్లలో 90 వేల మంది లబ్దిదారులకు రూ.202 కోట్ల వ్యయం చేసి మెరుగైన వైద్యం అందించామన్నారు. మత్స్యకార భరోసాతో పది వేల మందికి గత నాలుగేళ్లలో రూ.117 కోట్లు అందించామని, వాహనమిత్ర పథకంతో నాలుగు విడతలుగా 30 వేల మందికి రూ.94 కోట్లు జమ చేశామని చెప్పారు. నాడు - నేడు పథకం కింద మొదటి దశలో రూ.20.44 కోట్లు, రెండో దశలో రూ.181 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఉపాధిహామీ పథకం కింద 2022-23 సంవత్సరానికి ఇప్పటి వరకు 54 లక్షల పనిదినాలు కల్పించి రూ.131 కోట్లు వేతనాల రూపంలో చెల్లించడంతోపాటు ఉపాధి హామీ అనుసంధానంతో రూ.250 కోట్లతో చేపట్టిన 387 గ్రామ సచివాలయాలు, రూ.83 కోట్లతో 380 రైతు భరోసా కేంద్రాలు, రూ.50 కోట్లతో 283 వైయస్‌ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు పూర్తి కావచ్చాయన్నారు. మచిలీపట్నంలో రూ.550 కోట్లతో 670 పడకల సామర్థ్యం గల ఆసుపత్రి, మెడికల్ కళాశాల భవనాల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాలకు అనుబంధ ఆసుపత్రిగా మార్పు చేసి రూ.5 కోట్లతో ఆధునీకరిస్తున్నామన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు లభించాయని, పోర్టు పనులను ముఖ్యమంత్రి త్వరలో ప్రారంభిస్తారనిచెప్పారు. రూ.421 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ అభివద్ధి పనులు, రూ.550 కోట్లతో ఫిషింగ్ వెజెల్స్ హార్బర్ బెర్త్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అనంతరం జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, బ్యాంకర్లకు కలెక్టర్ బాషా ప్రశంసా పత్రాలు అందించారు. వేడుకల్లోవైద్య ఆరోగ్య శాఖ శకటం ప్రథమ బహుమతి, నాడు-నేడు సమగ్రశిక్షా శకటం ద్వితీయ బహుమతి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ - మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం శకటం తతీయ బహుమతి పొందాయి. పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఐ.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లవల్లి మెగా ఫుడ్‌పార్కులో ఆహార శుద్ధి కర్మాగారం ట్రయల్ రన్‌కు సన్నాహాలు

నిర్మాణ పనులు ప్రారంభించింది. 24 నెలల కాలపరిమితి నిర్దేశించగా, ఈ సంస్థ ఆరేళ్లపాటు నిర్మాణాన్ని సాగదీసింది. ఈ యూనిట్‌ను 1.70 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. గంటకు ఆరు వేల టన్నుల సామర్థ్యం కలిగిన మామిడి, జామ, టమోటా శుద్ధికి అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేశారు. పండ్లను ఆధునిక పద్ధతుల్లో మాగేసుకునేందుకు వీలుగా 8 రైపనింగ్ చాంబర్లను అందుబాటులో ఉంచారు. ఆయా పండ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన అద్దె చెల్లించి గంటకు ఆరు వేల టన్నుల గుజ్జు, జ్యూస్, జామ్‌ల తయారీకి వీలుగా యంత్రాలు, కాంసన్‌ట్రేషన్ లైన్ బెల్ట్‌లు ఏర్పాటు చేశారు. ఇక్కడ తయారైన గుజ్జు, జామ్ జ్యూస్‌లను 180 మిల్లీలీటర్లు ప్యాక్ చేసుకునే అవకాశం ఉంది. గంటకు తొమ్మిది వేల ప్యాకెట్లను తయారు చేసుకోవచ్చు. వీటిని నిల్వ చేసుకోవడానికి మూడు వేల టన్నుల సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజీ, నాలుగు వేల టన్నుల సామర్థ్యం కలిగిన డ్రైవేర్ హౌస్‌లను నిర్మించారు.

మూడు జిల్లాల్లో పండ్ల ఉత్పత్తుల ప్రాసెసింగ్

జిల్లాల పునర్విభజనకు ముందున్న కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లోని లక్షలాది ఎకరాల్లో మామిడి, జామా, టమోటా తదితర పంటలు సాగవుతున్నాయి. ఈ కర్మాగారం అందుబాటులోకి వస్తే ఈ మూడు ప్రాంతంలోని రైతులు స్పోక్స్ అండ్ హబ్ పద్ధతిలో తమ ఉత్పత్తులను శుద్ధి చేసుకుని నిల్వ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ ఉత్పత్తులను నిల్వ చేసుకున్న రైతులు గిట్టుబాటు ధర లభించిన సమయంలో అమ్ముకునే వెసులుబాటు కలుగుతుంది.

అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం

సబ్ కలెక్టర్ అతిథి సింగ్ పాల్గొని జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎన్‌టిఆర్ జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు కోరారు.

కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలి

పొడుగునా రైతులు కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మూడు స్తంబాల సెంటర్ వద్ద ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు గౌరిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొట్టాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దొడ్డిదారిన కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రైతులు, కౌలు రైతులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రైతు నాయకులతో చర్చించిన తర్వాతే పార్లమెంట్లో విద్యుత్ సవరణ చట్టాన్ని ప్రవేశపెడతామని చెప్పిన కేంద్రం మాటతప్పిందన్నారు. విద్యుత్ సవరణ చట్టం అమల్లోకి వస్తే వినియోగదారులకు, రైతులకు పెనుభారంగా మారుతుందన్నారు. కేంద్రం చట్టం చేయకుముందే రాష్ట్ర ప్రభుత్వం కోతికి కొబ్బరి చిప్ప దొరికిన చందంగా ఈ విద్యుత్ చట్టాన్ని అమలు చేయడానికి పూనుకుంటోందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వ్యవసాయ విద్యుత్ మోటర్లకు మీటర్లను బిగించిందన్నారు. వెంటనే విద్యుత్ సవరణ చట్టాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్రం అవలంభిస్తున్న విధానాలతో పంటల సాగు పెట్టుబడి వ్యయం భారిగా పెరిగి రైతాంగానికి గిట్టుబాటవ్వడం కావడంలేదన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంతో చర్చించి స్వామినాధన్ కమిషన్ సూచనలకు అనుగుణంగా అన్ని పంటలకు సి ప్లస్ 50 ప్రకారం మద్దతు ధర నిర్ణయించి అమలును గ్యారెంటీ చేయాలన్నారు. రైతులు, కౌలు రైతులకు ప్రయోజనకరంగా ఉండేవిధంగా కేరళ తరహాలో రుణ విమోచనా చట్టాన్ని తీసుకు రావాలన్నారు. ఢిల్లీలో ఉద్యమం సందర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలన్నారు. రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎపి రైతు సంఘం నాయకులు పి.జమలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలపై రైతాంగం ఐక్యంగా పోరాడాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు శీలం నారాయణరావు, సంఘ జిల్లా కమిటీ సభ్యులు బివి శ్రీనివాసరావు, వాకా రామచంద్రరావు, రైతు సంఘం నాయకులు అవుల బసవయ్య, లంకదాసరి అజయ్‌ఘోష్, పట్టపు ఏసుబాబు, నీలం మురళీకృష్ణారెడ్డి, వెంకటకృష్ణారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్.జయరావు, ఎపి రైతు సంఘం నాయకులు హనమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, వేమూరి రత్నగిరి, మల్లుపెద్ది బోస్, డొక్కు నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై.మధు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా ఘనతంత్ర వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** గణతంత్ర రాజ్యాంగం ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని జిల్లాపరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. జిల్లాపరిషత్ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. జిల్లా పరిషత్ సిఇఓ శ్రీనివాసరావు, జిల్లాపరిషత్ కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్లో జెండాను జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ఎగురవేశారు. డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం.హరనాథ్, ఎన్నికల విభాగం అధికారి శ్యామ్నాథ్ తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రావి దుర్గ భవాని, ఎంపీడీవో పార్వతి, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ నవీన్ కుమార్, పోలీస్ అవుట్ పోస్టు వద్ద ఎస్ఐ సిహెచ్ పద్మ, మండల అధ్యక్షుడు కోసూరు రామాంజనేయులు బోడకుంటలో జెండాను ఆవిష్కరించారు. అన్ని పంచాయతీ కార్యాలయాలు వద్ద సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** కృష్ణా యూనివర్శిటీలో వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ కె.రామమోహనరావు జెండాను ఎగురవేశారు. ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల నుంచి విసి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అవనిగడ్డలో

గన్నవరంలో

మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. నాయకులు గడ్డంరాజు, వంపు గడవలచౌదరి మహమ్మద్ సమీర్,కర్రి మహేష్, ఉడుముల బుజ్జి, చింతల గుంట కొండ, ఎడుంబాకుల వాసు, వేముల వెంకటేశ్వరరావు, జన్ను నాగరాజు, ఈమని మణిబాబు, బడేటి రమణ,మీరా,తరుణ్, తోట భాస్కర్, అనిల్ ,సాయన శివ, గుణ్ణం వాసు, శ్రీలక్ష్మి, రామ్ జ్యోతి, వడ్డీ చిరంజీవి, మైకేల్, నరసింహ పాల్గొన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, హిందూ కాలేజ్ సంస్థల ప్రెసిడెంట్ కొనకళ్ళ నారాయణరావు, సెక్రెటరీ, కరస్పాండెట్ డి జి శాస్త్రి మాట్లాడారు. బోర్డు మెంబర్లు దింటకుర్తి ప్రసాద్, కేశన కృష్ణ, డి ఎం ఎస్ ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు,కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.కుటుంబరావు.ఎస్ పి ఎం ఎన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ టి.అన్నపూర్ణ,ఎస్ పి ఎం హెచ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ టి.దామోదర్, లా కళాశాల ప్రిన్సిపల్ వి జె ఎస్ రాయలు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ కిషోర్ కుమార్ పతాకాన్ని ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు నాగేశ్వరరావు, న్యాయవాదులు టి.చంటిబాబు, సదార్ల ప్రసాదరావు, సుదర్శనరావు, వసుధారాణి హాజరయ్యారు. శ్రీ శ్రీనివాస విద్యాసంస్థల ప్రాంగణంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ఎన్.విజయకుమార్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వరరావు పతాకావిష్కరణలు చేశారు. చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం మండలం కేసరపల్లిలోని హెచ్ సి ఎల్ కంపెనీలో అడ్మిన్ గుళ్ళపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా హెచ్ ఆర్ అడ్మిన్ సుంకర రాజేష్ పతాకావిష్కరణ చేశారు. హెచ్సిఎల్ మేనేజర్ మోహన్, మోడల్ సెక్యూరిటీ లీడ్ అమల్ జీవిత, ఐటీ అడ్మిన్ నందకిషోర్, సెక్యూరిటీ సూపర్ వైజర్ మురళీధర్ పాల్గొన్నారు. వి కే ఆర్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ రత్న ప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు రూ.లక్ష నగదు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గన్నవరంలోని నియోజకవర్గ వైసిపి శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పడమట సురేష్ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య మాట్లాడారు. మాజీ సర్పంచ్ నీలం బాలు, సచివాలయ కన్వీనర్ జలసూత్రం రామ్మోహనరావు, వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శి సర్నాల ఆంజనేయులు,వార్డు సభ్యుడు లుక్కా ప్రసాద్,కొలుసు కిరణ్, వీసం శ్రీను పాల్గొన్నారు. **పెదపారుపూడి :** తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీస్స్టేషన్లో పతాకావిష్కరణలు జరిగాయి. వెంట్రప్రగడ బోసు బొమ్మ సెంటర్లో వింగ్ కమాండర్ కాట్రగడ్డ నాగేశ్వరావు, పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి నివాళులర్పించారు. పెదపారుపూడి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చప్పిడి సమీరా గాంధీకి నివాళులర్పించారు. తహశీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఈ ఓ పి ఆర్ డి ఎం.నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వీఆర్వోలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు. **మొవ్వ :** తహశీల్దారు సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, ఎంపిడిఓ సుధాప్రవీణ్ తమ కార్యాలయాల్లో పతాకావిష్కరణలు చేశారు. అన్ని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్లు, కార్యదర్శులు పతాకావిష్కరణలు చేశారు. **మచిలీపట్నం అర్బన్ :** జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలు వద్ద అధ్యక్షులు ఉప్పాల ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. లా ఆఫీసర్స్ వరదరాజులు, ఫణి శేఖర్, వెంకన్న బాబు, అంకరాజు, సీనియర్ న్యాయవాదులు ఎండి రఫీ, వెంకటేశ్వరరావు, రావి వెంకటరావు, నగదరనాథ్, మహిళా న్యాయవాదులు లలిత కుమారి పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్ :** స్పెషల్ సబ్ జైలులో జిల్లా లీగల్ సెల్ అథారిటీ న్యాయమూర్తి కె వి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జైల్ సూపరింటెండెంట్ పి.రమేష్, జిల్లా బార్ అసోసియేషన్ సెక్రటరీ చీలి ముసలయ్య, జైలు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. నోబుల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా ఎస్ జె ఎర్నెస్ట్ అధ్యకతన వేడుకలు జరిగాయి. ఎల్ఐసి రిటైర్డ్ డెవలెప్మెంట్ ఆఫీసర్, న్యాయవాది కె.వేణుబాబు జెండాను ఆవిష్కరించారు. **అవనిగడ్డ :** స్తానిక వైసీపీ కార్యాలయం వద్ద జెండాను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడపకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి రామదాసు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, మాజీ సర్పంచులు నలుపుర్తి పర్ధ్వీరాజ్, సైకం బాబూరావు, తుంగల అంకారావు, కొల్లాల మధుసూదనరావు, బచ్చు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ సెంటర్లో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, గాంధీ క్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మతి శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, పుల్లగోరు రాజేంద్రరావు, బాబావలి పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో లంకమ్మ మాన్యంలో పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు జండా ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్, వార్డు సభ్యులు మునిపల్లి శ్రీలక్ష్మి, కమ్మిలి భార్గవ, అశ్వరావు పాలెం ఉపసర్పంచ్ ఎక్కటి నాగరాజు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు జండా ఆవిష్కరించారు. సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఈవో తోట శ్రీనివాసరావు పాల్గొనానరు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రమేష్బాబు జెండా ఆవిష్కరించారు. డిఎస్పి మహబూబ్ బాషా, సిఐ జి.శ్రీనివాస్ తమ కార్యాలయాల వద్ద పతాకాలను ఆవిష్కరించారు. **కలెక్టరేట్ :** జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు. **ఘంటసాల :** అహ్మదియ్య ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మసీదు, బాలుర పాఠశాల ఉపాధ్యాయుని ఐనపుడి సాయి జ్యోతి, మస్జిద్ ప్రెసిడెంట్ షేక్ జాకీర్ హుస్సేన్ మాట్లాడారు. ఉపాధ్యాయులు జాస్తి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం సాహెబ్, మస్జిద్ ఇమామ్ యాకుబ్ పాషా, అనీఫ్, షరీఫ్, అలీ సాహెబ్, అక్బర్, అనీష్, జాఫర్, భాష, కమురుద్దీన్ పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, డివిజనల్ పోలీస్ ఆఫీస్ కార్యాలయంలో డిఎస్పీ సత్యానందం, టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల ఫౌండేషన్ కార్యాలయంలో వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం నాయకులు వెనిగండ్ల రాము, జనసేన కార్యాలయంలో సీనియర్ నాయకులు కొదమల గంగాధర రావు, జేమ్సులు, బిజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు అంగనాల సతీష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాయణం వెంకటకృష్ణ, అన్నే పుష్పలీలావతి, అన్నే నరసింహరావు, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ ఇందిరా దేవి, ఎన్.టి.ఆర్. స్టేడియంలో ఉపాధ్యక్షులు పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), సంయుక్త కార్యదర్శి, పర్వతనేని ఆనంద్లు, శ్రీ ప్రణవ ఆశ్రమం దగ్గర ఏఐమ్ ఫర్ సేవ హాస్టల్లో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, షా గులాబ్చంద్ ప్రథమ శేణి శాఖా గ్రంథాలయంలో తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంతి కార్యదర్శి డి.ఆనందమోహన్ బోస్, అక్కినేని నాగేశ్వరరావు కళాశాల (అటానమస్)లో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఎల్.ఆర్.కె. ప్రసాద్ పతాకాలను ఆవిష్కరించారు. భవిత స్కూల్లో మానసిక వికలాంగుల పిల్లలకు డైపర్స్తో పాటు బిస్కెట్లు, పాలు పంపిణీ చేశారు. చార్టెడ్ ప్రెసిడెంట్ వి ఎన్ కే సి జీ యఫ్ మాటూరి రామకృష్ణ, సాయి దిలీప్ కుమార్, అధ్యక్షులు కొల్లిపర వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, గ్రేటర్స్ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు. స్థానిక నీలామహల్ రోడ్డులోని అల్లంబడి స్కూల్లో గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నారాయణరెడి జెండా ఆవిష్కరించారు. **పమిడిముక్కల :** మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు జరిగాయి. పమిడిముక్కల సచివాలయంలో కార్యదర్శి పావని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సుధా ప్రవీణ్, తహశీల్దార్ కార్లాయంలో డిటి జోజిబాబు, పోలీస్స్టేషన్లో ఎస్ఐ సత్యనారాయణ, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి, పతాకాలను ఆవిష్కరించారు. కార్యదర్శులు సునీత, రమణ, కంబపు రాంబాబు, మారపాక మహేశ్వరావు, కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో

పశుసంవర్ధక శాఖ స్టాలుకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్లో వివిధ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లలో పశు సంవర్ధకశాఖ స్టాలుకు ప్రథమ బహుమతి లభించింది. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా దంపతులు, జిల్లా ఎస్పీ పి. జాషువా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక దంపతులు సందర్శించారు. స్టాళ్ల నిర్వాహకులు పథకాల అమలు తీరు, పురోగతిని వారికి వివరించారు. పశుసంవర్ధక, మత్స్య, వ్యవసాయం, ఉద్యానవనం, గృహనిర్మాణం, వైద్య ఆరోగ్యం, అటవీ, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మహిళాభివృద్ధిశిశు సంక్షేమ శాఖలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎపి సూక్ష్మ సేద్య పథకం.ఆంధ్రప్రదేశ్ పట్టణ నివాస మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టిడ్కో) ఆయా పథకాల అమలు తీరును వివరిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. పశుసంవర్ధక శాఖ ప్రథమ బహుమతి, మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ(ఐసిడీఎస్) ద్వితీయ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్డిఎ) తృతీయ బహుమతులు పొందాయి. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా ఇతర అధికారులు సందర్శించిన వారిలో ఉన్నారు.

బెరకా కిరణ్కుమార్ సేవలకు పురస్కారం

మచిలీపట్నం బెరకా మినిస్ట్రీస్ నిర్వాహకులు బి ఎస్ కిరణ్ పాల్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో పాటు సామాజిక సేవా విభాగంలో తమవంతు అందించిన సహకారంను గుర్తించిన అధికారులుబెరాక మినిస్ట్రీస్ నిర్వాహకులు కిరణ్ పాల్ కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రసంసాపత్రం లభించింది. 74వగణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ల లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ పి.రంజిత్ భాషా చేతుల మీదుగా కిరణ్ పాల్ ప్రసంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ పాల్ అందిస్తున్న సేవలను పలు స్వచ్ఛంద సంస్థలు, పలువురు ప్రముఖులు అభినందించారు.

జంక్షన్ సిఐకి ఉత్తమ అవార్డు..

గన్నవరం (హనుమాన్ జంక్షన్) : జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, ఎస్పీ పి. జాషువా చేతులు మీదగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం హనుమాన్ జంక్షన్ సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి అందుకున్నారు

కూచిపూడి ఎస్ఐ డి.సందీప్

మొవ్వ : విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ సహ మరో ముగ్గురు పోలీస్ కానిస్టేబుళ్లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పి చేతులమీదుగా ఎస్ఐ డి.సందీప్ ఉత్తమ సేవాపురస్కారాన్ని అందుకున్నారు. ఎస్ఐ డి.సందీప్ తోపాటు స్టేషను కానిస్టేబుల్లు శివాజీ, శేషుబాబు ,నరసింహలు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

డాక్టర్ వేములపల్లి సురేష్కు అవార్డు

చల్లపల్లి : చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం ద్వారా ప్రసంసాపత్రం లభించింది. పేదల పెన్నిధిగా అపన్నులకు అండగా నిలిచి అవనిగడ్డ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఐవీఎం సురేష్ సేవలను గుర్తించి సామాజిక సేవా విభాగంలో ఉత్తమ సేవకునిగా అవార్డుకు ఎంపిక చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మచిలీపట్నం కలెక్టరేట్లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కలెక్టర్ పి.రంజిత్ భాషా నుంచి సురేష్ ప్రసంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఐవీఎం ద్వారా సురేష్ అందిస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు.

ఉత్తమ ఆర్డిఒగా విజయ్కుమార్

ఉయ్యూరు: ఉయ్యూరు ఆర్డీవో ఎన్.విజయకుమార్ ఉత్తమ ఆర్డీవోగా ప్రశంసాపత్రం అందుకున్నారు. మచిలీపట్నంజో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లాకలెక్టర్ రంజిత్ భాషా నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉయ్యూరు నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ అధికారి బాలాజీ, పారిశుధ్య విభాగానికి చెందిన సంతోష్, దుర్గారావు, మనోజు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. **పెదపారుపూడి :** మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పెదపారుపూడి తహశీల్దార్ వరికూటి నాగభూషణం ఉత్తమ అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

సంక్రాంతి ఆటల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-విజయవాడ

సంక్రాంతి సంబరాల ముగింపులో భాగంగా కృష్ణలంక 21వ డివిజన్ సుందరయ్య గ్రంథాలయం సెంటర్‌లో గురువారం రాత్రి బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది. వివిధ రకాల ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోని 265 మంది విజేతలకు బహుమతులను అందజేశారు. జానపదం, క్లాసికల్, కోలాటం తదితర 18 రకాల కళారూపాల్లో 85 మంది చిన్నారుల ఆటపాట విశేషంగా ఆకట్టుకున్నాయి. పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు, స్థానిక మాజీ కార్పొరేటర్, పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ దోనేపూడి కాశీనాథ్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు, కాశీనాథ్ మాట్లాడుతూ నేడు ఆట-పాటలకు ప్రభుత్వాల నుంచి ఆదరణ కరువైందన్నారు. సంక్రాంతి అంటే పేకాట, కోడిపందాలు, ఇతర జూదాలే ప్రజాప్రతినిధులకు, అధికార పార్టీ నేతలకు గుర్తుకొస్తాయని విమర్శించారు. క్రీడలు కూడా కార్పొరేటీకరణ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటలు, పాటలకు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికలు కరువయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు డాక్టర్ హర్షవర్ధన్, సూర్యదేవర నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకులు కాజ సరోజ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి కృష్ణ, పౌరసంక్షేమ సంఘం నాయకులు కోరాడ రమణ, వి రంగారావు, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కె శివాజి, సిఐటియు నాయకులు వి గోపి, ఎ లక్ష్మణకుమార్, కె కుమార్, కె లక్ష్మీనారాయణ, డాన్స్ టీచర్లు రమాదేవి, భాను, అలేఖ్య, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి బి అప్పన్న, ఐద్వా నాయకులు ఆషా తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

శ్రీ సరస్వతీ దేవిగా దుర్గమ్మ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ శుభకత్ నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి సందర్భంగా గురువారం ప్రధాన ఆలయంలోని శ్రీ కనకదుర్గమ్మ, కొండపైన చిన్నరాజగోపురం వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తిని సరస్వతీ దేవిగా అలంకరించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఒక కలం, అమ్మవారి ఫొటో, రక్షాకంకణం, కుంకుమ, లడ్డు బూందీ ప్రసాదం ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు ఉచిత క్యూలైన్ల ద్వారా ముఖ మండపం దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ, కె.వి.ఎస్ కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, పి.చంద్రశేఖర్, పి.సుధారాణి, ఎన్.రమేష్, బి.వెంకటరెడ్డి, రాజేంద్ర పాల్గొన్నారు.

సమస్యల పరిష్కానికి 'ముస్లిం ఐక్య వేదిక' కృషి

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని ముస్లిం ఐక్య వేదిక అధ్యక్షుడు రహీంఖాన్ తెలిపారు. వన్‌టౌన్ పంజా సెంటర్లోని ముసాఫిర్ ఖానాలో గురువారం ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమావేశం జరిగింది.

13 జిల్లాలకు చెందిన ముస్లింలు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 13 జిల్లాలకు సంబంధించిన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహీంఖాన్ మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ముస్లిం ఐక్యవేదిక ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముస్లింలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు తప్ప ముస్లింల సంక్షేమానికి ఏ మాత్రం కృషి చేయడం లేదని ఆయన విమర్శించారు. ముస్లింల సంక్షేమానికి ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేయడంతో పాటు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతమైన భూములను సంరక్షించడంతోపాటు ఆస్తుల పరిరక్షణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు అహ్మద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌విఆర్ జ్యూయలరీకి ఐఎస్ఒ గుర్తింపు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నగరంలోని ఎన్‌విఆర్ జ్యూయలరీ షోరూమ్‌కు ఐఎస్‌వో గుర్తింపు దక్కిందని సంస్థ నిర్వాహకులు నల్లమల్లి బాలు, తెలిపారు.

నగరంలోని షోరూమ్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ బంగారు విక్రయాలలో స్టాండర్డ్స్‌ను అవలంభిస్తున్న వారికి హైమ్ సంస్థ ప్రతి ఏటా ఐఎస్‌వో గుర్తింపు ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా తమ జ్యూయలరీ షోరూమ్‌కు గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు సురేష్, రాజేష్, శ్రీను, నరసింహారావు పాల్గొన్నారు.

జైనుల గురువు ప్రతిమ ప్రతిష్ఠాపన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జైనుల గురువు శ్రీమత్ రాజేంద్రసూరీశ్వరజీ ప్రతిమ ప్రతిష్టా మహోత్సవం గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ రాజేంద్ర సురీశ్వరజీ జైన్ గురుమందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని జైన మందిరంలో ఏర్పాటు చేయనున్న పూజ్య గురు రాజేంద్ర సురీశ్వరజీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గురువారం పలు వైధిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్‌రత్న విజయజీ, ట్రస్ట్ అధ్యక్షులు భవర్‌లాల్‌జైన్, చంపాలాల్‌జైన్, దినేష్‌కుమార్ జైన్, మనోహర్‌మాల్ జైన్, దినేష్‌జైన్, కిషోర్‌కుమార్‌జైన్, గిషాలాల్‌జైన్, తేజరాజ్‌సోలంకి, పర్శమాల్‌జైన్, పుఖరాజ్‌జైన్, సూరజ్‌మాల్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

గుండె సర్జరీల ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ఆంధ్రా ఆసుపత్రి డైరెక్టర్ రామారావు

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: ఆంధ్ర హాస్పటల్స్ – హీలింగ్ లిటిల్ హార్ట్స్ యుకె సౌజన్యంతో చిన్న పిల్లలకు గుండె సర్జరీల ఉచిత క్యాంపు విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రామారావు అన్నారు. నగరంలోని హార్ట్ అండ్ బ్రెయిన్ ఇనిస్టిట్యూట్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అప్పటి వరకు అత్యధికంగా పిల్లల కార్డియాక్ సర్జరీలు నెలకు 50 ఆపరేషన్లు చొప్పున సంవత్సరానికి 600 గుండె ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 3 వేల ఆపరేషన్లు , ఇంటర్వెన్షన్స్ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 23 నుండి జరిగిన ఉచిత పిల్లల గుండె సర్జరీల క్యాంపులో 20 ఆపరేషన్లు నిర్వహించామన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు 25 సార్లు ఆంధ్ర హాస్పటల్స్‌కు వచ్చి పిల్లల గుండె సర్జరీలను యుకె వైద్యులు విజయవంతంగా చేశారన్నారు. ఈ క్యాంపుకు సహకారం అందించిన ఆరోగ్యశ్రీ, మహేష్ బాబు ఫౌండేషన్, వసుధ ఫౌండేషన్, ఆంధ్ర మదర్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ శ్రీమన్నారాయణ, పిల్లల కార్డియాక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ బాలకృష్ణ, కార్డియాక్ ఎనస్టిటిస్ట్ డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

ఇండో బ్రిటీష్ హాస్పటల్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: రమేష్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండో బ్రిటీష్ హాస్పిటల్‌ను గురువారం రమేష్ హాస్పటల్స్ చైర్మన్ మద్దిపాటి సీతారామమోహనరావు ప్రారంభించారు. శ్రీనినవాసనగర్ బ్యాంక్ కాలనీలో అత్యాధునిక సదుపాయాలతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులకు నాణ్యమైన సేవలను అందించనున్నట్లు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రత్యేక రాయితీతో వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని క్యాథ్‌ల్యాబ్, ఆధునిక ఆపరేషణ్ థియేటర్, ఐసియు క్యాజువాలిటీ విభాగాలను సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ పి.వి.ఎస్. శ్రీనివాసప్రసాద్, డాక్టర్ భాస్కర్ నాయుడు, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఛాయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ గ్రూపు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవానంద్, ఆస్టర్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ మెట్ల శ్రీనాథ్, రమేష్ హాస్పటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాస్, హాస్పటల్ సలహాదారు డాక్టర్ ఎం.సి.దాస్ పాల్గొన్నారు.

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న సీతారామమోహనరావు

లిటిల్‌బ్రైన్స్ స్కూల్లో అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సిద్దార్థ నగర్‌లోని లిటిల్ బ్రైన్స్ స్కూల్‌లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా జరిగింది. వసంత పంచమి సందర్భంగా ప్రతి సంవత్సరం పాఠశాల ఆధ్వర్యంలో సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రముఖ విద్యావేత్త ముక్తేవి ఫణి ప్రసాద్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడంలో తమ పాఠశాల ముందుంటుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు నడవడికతో పాటు సృజనాత్మకతను బోధించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి కల్పించాలని అపుడే వారు ఆల్‌రౌండర్లుగా ఎదుగారని చక్కని నైపుణ్యంతో పాటు, సమాజంలో ఏవిధంగా పైకి రావాలో తెలుసుకుంటారన్నారు. అటువంటి విలువలు, సృజనాత్మకతతకు తమ పాఠశాల అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

29న ఉర్దూ భాషపై సదస్సు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆల్ మునీర్ ఫౌండేషన్, మోడరన్ పబ్లిక్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన మొగల్‌రాజపురంలోని మోడరన్ పబ్లిక్ స్కూల్లో 'ఉర్దూ రెండవ అధికార భాష' అనే అంశంపై సదస్సు, కవి సమ్మేళనం జరుగుతుందని ఆల్ మునీర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మునీర్ అహ్మద్ తెలిపారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం పది గంటలకు జరిగే సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుండి ప్రొఫెసర్లు, విద్యావేత్తలు ఉర్దూలో పేపర్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారని తెలిపారు. వీరితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని ఉర్దూ రెండవ అధికార భాషపై తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలిపారు. మధ్యాహ్నం ఉర్దూ కవి సమ్మేళనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర రాష్ట్రాల నుండి కవులు, రచయితలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అంజద్ బాష, మైనారిటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్ , ఉర్దూ అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్ పాల్గొంటారని తెలిపారు.

ఫోర్‌లైన్స్ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం నుండి రూ.14 కోట్లతో చిల్లకల్లు వరకు చేపట్టిన ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను, రూ.5 కోట్లతో ఊర చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను గురువారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఫోర్ లైన్ నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్, కటాగని నరసింహారావు, నాయకులు నంబూరి రవి, పింగళి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పట్టణ ప్రాంత పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేసే ప్రక్రియలో వేగం పుంజుకుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. గురువారం టిడ్కో ఇళ్ల నిర్మాణాల వద్ద జరిగే రోడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందిస్తామన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.